## 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె

వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు పలు డిమాండ్లపై ఇండియన్ బ్యాంకు అసోసియేషన్స్ (ఐబీఏ)తో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మెను ప్రకటించింది.ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగులు, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్న అంశాలు యూఎఫ్‌బీయూ డిమాండ్లలో ఉన్నాయి.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

## పిఠాపురం జనసంద్రం...

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడలో కాసేపట్లో ప్రారంభం కానుంది. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి భారీ సంఖ్యలో జనసైనికులు పిఠాపురంకు తరలివచ్చారు. భారీగా వచ్చిన జనసైనికులతో పిఠాపురం జనసంద్రంగా మారింది.

సూర్యాపేట | శనివారం | 15-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 25 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## 17 మంది మావోయిస్టులు..

## పోలీసుల ముందు లొంగుబాటు..

**-9 మంది మావోయిస్టులకు 24. లక్షలు రివార్డు.. అందజేత**



చర్ల మార్చి 14 (నిజం న్యూస్) చత్తీష్ గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని గంగలూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 17 మంది మావోయిస్టులు శుక్రవారం పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టుల సిద్ధాంతాలను వదిలిపెట్టి పోలీసులు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై లొంగి పోయారు. జిల్లాలో కొత్త భద్రత శిబిరాలను ఏర్పాటు చేయడంతో పోలీసులు పెద్ద ఎత్తున కూంబింగ్ లు చేపట్టడం మావోయిస్టుల కార్యకలాపాలకు సంస్థకు నిరంతరాయం గా నష్టం వాటిల్లడం వంటి కారణ కారణాలతో మావోయిస్టుల సంస్థ ఇబ్బందుల్లో పడింది దీంతో మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి లొంగిపోయిన తొమ్మిది మంది మావోయిస్టులకు రూ 24. లక్షలు ప్రభుత్వ నుండి అందవలసిన రివార్డునుపోలీసులు అందజేశారు. లొంగిపోయిన మావోయిస్టులలో గంగులూరు ఏరియా కమిటీ డివి సీఎం దినేష్ మొడియంతో పాటు ఏ సీఎం ఇద్దరూ మిలిషియా ప్లాట్యూన్ కమాండర్ ఇద్దరు ఎంత సర్కార్ ప్రెసిడెంట్ ఒకరు. డీఏకే ఎం ఎస్ ప్రెసిడెంట్ ఒకరు పార్టీ సభ్యుడు. కే ఏ ఎం ఎస్ ప్రెసిడెంట్ ఒకరు జనతా సర్కారు వైస్ ప్రెసిడెంట్ ఇద్దరు ప్లాట్లు కమాండర్ ఒకరు జనతా సర్కార్ ఒకరు జనతా సర్కార్ ఒక సభ్యుడు లొంగిపోయారు

# ఏపీఎలకు గ్రీన్ రేషన్ కార్డులు ఇస్తాం..

**- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి**

- దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారికి జారీ
- తెల్ల రేషన్ కార్డు స్థానంలో 3 రంగుల స్మార్ట్ కార్డు
- వచ్చే నెల నుంచి చిప్తో కూడిన కార్డుల పంపిణీ
- సన్న బియ్యం పంపిణీ మే నెల నుంచే..



**రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్నవారితోపాటుదారిద్య్రరేఖకు ఎగువన (ఏపీఎల్) ఉన్నవారికి కూడా రేషన్కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం "నిర్ణయించింది. అయితే ఏపీఎల్ వారికి ఇచ్చే రేషన్కార్డులపై సబ్సిడీతో..**

హైదరాబాద్,మార్చి14,,(నిజం చెపుతాం) రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్నవారితోపాటుదారిద్య్రరేఖకు ఎగువన (ఏపీఎల్) ఉన్నవారికి కూడా రేషన్కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం "నిర్ణయించింది. అయితే ఏపీఎల్ వారికి ఇచ్చే రేషన్కార్డులపై సబ్సిడీతో కూడిన ఎలాంటి సరుకుల సరఫరా ఉండదు. వారికి సన్నబియ్యాన్ని ఇవ్వాలని భావిస్తున్నా.. బియ్యం సేకరణ ధర, నిర్వహణ చార్జీలను కలిపి రేషన్ షాపుల్లో విక్రయించాలని యోచిస్తోంది. ఈ అంశాన్ని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్కుమార్రెడ్డి అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియాకు చెప్పారు. ప్రస్తుతం ఉన్న తెల్లరేషన్ కార్డులను మూడు రంగుల్లో జారీచేయాలని, గులాబీ కార్డులను గ్రీన్కార్డులుగా మార్చాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఏపీఎల్కు ఇచ్చే కార్డులు ప్రస్తుతానికి గుర్తింపుకార్డులుగా మాత్రమే ఉపయోగపడతా యని అన్నారు. ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే కార్డులపై ఎవరెవరి ఫొటోలు ఉండాలన్నది ప్రస్తుతానికి బయటపెట్టలేమని పేర్కొన్నారు.

### స్మార్ట్ కార్డుల కోసం టెండర్లు...

చిప్తో కూడిన స్మార్ట్ రేషన్కార్డుల కోసం టెండర్లు ఆహ్వానించినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. కార్డుల డిజైన్ కూడా పూర్తయిందని తెలిపారు. వచ్చేనెలలో స్మార్ట్ రేషన్కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు చెప్పారు. సన్నబియ్యం పంపిణీకి ఇంకా పూర్తిస్థాయిలో సమాయత్తం కాలేదని.. మే నుంచి బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్లో 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయితే... రబీ సీజన్లో 80 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు చెప్పారు.

## తెలంగాణ కోటి రతనాల వీణ...

- పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ
- తెలంగాణ కోటి రతనాల వీణ అని కొనియాడిన పవన్ కల్యాణ్
- మా అన్న గద్దరన్న అంటూ ఎమోషనల్ స్పీచ్
- నాకు తెలంగాణ గడ్డ పునర్జన్మనిచ్చింది



జయకేతనం సభలో జనసేనాని పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రస్తావన తీసుకువచ్చారు. జనసేన జన్మస్థలం తెలంగాణ అయితే... ఆంధ్రప్రదేశ్ కర్మస్థలం అని పేర్కొన్నారు. తెలంగాణ కోటి రతనాల వీణ అని కొనియాడారు. ఆ రోజున కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన తనకు కొండగట్టు ఆంజనేయస్వామి దీవెన, తెలంగాణ అన్నదమ్ముల దీవెన, తనను ప్రేమించే ప్రజలందరి దీవెన ఉన్నాయని... తద్వారా తెలంగాణ భూమి తనకు పునర్జన్మనిచ్చిందని వివరించారు. అలాంటి తెలంగాణ నేల తల్లికి హృదయపూర్వక వందనాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. బండినెక బండికట్టి అంటూ కాలికి గజ్జెకట్టిన వాడు, నేను కనిపిస్తే ఎలా ఉన్నావురా తమ్మీ అని ఆప్యాయంగా పలకరించే మన మధ్య లేని నా అన్న, మన గద్దరన్న నేల నుంచి వచ్చిన తెలంగాణ జనసైనికులకు, వీర మహిళలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మా ఆడపడుచులు, మా వీరమహిళల పోరాట స్ఫూర్తి మరువలేను. మీరు అందరి దృష్టిలో రాణి రుద్రమ్మలు. సూర్యభగవానుడి లేలేత కిరణాలు మా వీరమహిళలు... తేడా వస్తే కాల్చి ఖతమ్ చేసే లేజర్ బీమ్ లు మా జనసేన వీరమహిళలు. ..

# ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టిన.. తెచ్చిన రూపాయి లేదు

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**

- ముఖ్యమంత్రి రేవంత్‌పై 'ఎక్స్' వేదికగా కేటీఆర్ ధ్వజం
- సీఎం 39 సార్లు ఢిల్లీ వెళ్లి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారని విమర్శ - హామీల అమలు చేతగాక గాలి మాటలు, గబ్బు కూతలు అని మాజీ మంత్రి మండిపాటు

➤ మిగతా 2వ పేజీలో..





## 40 డిగ్రీల పైకి చేరుకున్న ఉష్ణోగ్రతలు..

- సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతుందని వెల్లడి
- రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని వెల్లడి
- హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతోందన్న వాతావరణ కేంద్రం

హైదరాబాద్,మార్చి14,,(నిజం చెపుతాం) తెలంగాణలో ఉష్ణోగ్రతలు మార్చి నెలలోనే 40 డిగ్రీల పైకి చేరుకున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతున్నట్లు వెల్లడించింది.ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉన్నట్లు పేర్కొంది. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. శనివారం మరో ఏడు జిల్లాల్లోను 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఈ జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని తెలిపింది.

## స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదు..

- సభ నీ ఒక్కడిది కాదని స్పీకర్‌ను ఉద్దేశించి అనడం సరికాదన్న మంత్రి
- శాసనసభలో స్పీకర్ స్థాయిని తగ్గించేలా ఆయన మాట్లాడారని ఆగ్రహం
- నిరసనలు, ధర్నాలు చేపట్టడం విడ్డూరమన్న పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,మార్చి14,,(నిజం చెపుతాం) సభ నీ ఒక్కడిది కాదు' అని స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అనడం సరికాదని, అసెంబ్లీలో ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా బీఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగా ఈరోజు నిరసనలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శాసనసభలో స్పీకర్ స్థాయిని తగ్గించేలా ఆయన మాట్లాడారని విమర్శించారు.స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ధర్నాలు చేయడం, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్లే నిరసన తెలపడం హాస్యాస్పదమని ఆయన వ్యాఖ్యానించారు. జగదీశ్ రెడ్డి చేసిన పొరపాటును బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం గుర్తించి, ఆయనను మందలిస్తుందనుకుంటే నిరసనలు చేపట్టడం విడ్డూరమని అన్నారు. బీఆర్ఎస్ నేతల తీరును ప్రజలు గమనించాలని కోరారు.

## నేటి నుండి ఒంటిపూట బడులు

- తెలంగాణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఒంటిపూట బడులు
- ఏపీలో ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు
- పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మధ్యాహ్నం నుంచి ఒంటిపూట బడులు



తెలుగు రాష్ట్రాల్లో మార్చి నెలలోనే సగటు కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఆయా తెలుగు రాష్ట్రాల విద్యాశాఖలు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రకటించాయి. ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో పాఠశాలల సమయంలో మార్పులు చేశాయి.తెలంగాణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. పదో తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలి

# డిండి మండల కేంద్రంలో ఘనంగా హోలీ వేడుకలు...

డిండి మార్చి 14 (నిజం చెపుతాం) డిండి మండల కేంద్రము నందు రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు గ్రామస్తులు హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చిన్నారులు మహిళలు సభ్యులు రంగులు చల్లుకుంటూ నృత్యం చేస్తూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌజ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ హోలీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుందని, కులమతా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంగా చేసుకునే గొప్ప పండుగని, ఈ పండుగ వసంత రుతుకి ఆహ్వానం పలుకుతుందని, ప్రకృతి కొత్త చిగుళ్లతో పచ్చదనంతో నిండి కలగా కనిపిస్తుందని, పూర్వం హిరణ్య కశిపుడు అనే రాక్షస రాజు ఉండేవాడు అతడు తన కుమారుడైన ప్రహ్లాదుడిని విష్ణువుని పూజించకుండా అడ్డుకోవాలని చూశాడు. చెల్లెలు కూలికకు అగ్ని కూడా ఏమి చేయలేని వరం ఉంది. దాంతో హిరణ్యకశిపుడు హోలికను ప్రహ్లాదుడిని ఒడిలో పెట్టుకొని మంటల్లో కూర్చోమని చెప్పాడు కానీ వీధి వక్రరించింది. హోలిక మంటల్లో కాలిపోయింది. ప్రహ్లాదుడిని విష్ణువు కాపాడాడు ఈ సంఘటనే చెడుపై మంచి గెలిచినందుకు గుర్తుగా హోలీ పండుగ జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి అన్నారు అనంతరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసినారు.




%×% వేడుకలో ఏ.టి.కృష్ణ, పోల వెంకటేష్, బికుమడ్ల మధు, కొ్ట్ర మధు, జహంగీర్, సోహెల్ , గడ్డమీది సాయి, బొల్లి శైలేష్, గుర్రం సురేష్, రాములు,శ్రీను,లక్ష్మ రెడ్డి, జైపాల్ రెడ్డి, పురుషోత్తం, పోలం లక్ష్మణ్, జయవర్ధన్, గోవర్దన్, హుస్సేన్, నరేష్, మల్లేష్, రవి, కృష్ణ, లక్ష్మీపతి, సింకారు అజ్జు, సైదా, అంజి, వెంకటేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు..



### - ఎమ్మెల్యే వేముల వీరేశం...

నకిరేకల్ మార్చి 14 ( నిజంచెపుతాం)హోలీ పండుగను పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ప్రజాప్రతినిదులు, నాయకులకు, అభిమానులకు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీతో బయలుదేరి ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయలకు అతీతంగా వచ్చిన ప్రతి ఒక్కరికి హోలీ శుభాకాంక్ష తెలియజేశారు




నకిరేకల్ మార్చి 14( నిజం చెపుతాం ) శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీ లోని మన ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ తో కలిసి ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు

## ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కి శుభాకాంక్షలు తెలియజేశారు



### - నారాయణపురం మాజీ ఎంపీటీసీ బచ్చన్నగోని గాలయ్య

సంస్థాన్ నారాయణపురం,మార్చి14,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లకంటి సత్యాన్ని మర్యాదపూర్వకంగా కలిసారు సంస్థ నారాయణపురం మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చనగోని కిరణ్,బచ్చనగోని చరణ్,బచ్చలగోని అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



### - జగదీశ్వర్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి..కర్రె వెంకటయ్య,పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట, మార్చి14 (నిజంచెపుతాం) మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అక్రమ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని నిరసిస్తూ శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య మాట్లాడుతూ. ప్రశ్నించే గొంతును నొక్కే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఈ సస్పెన్షన్ ఎత్తివేసేదాకా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామన్నారు,పట్టణ పార్టీ అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్న ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరబోయిన సత్యనారాయణ,యువజన విభాగం అధ్యక్షులు ముక్కెర్లసతీష్ యాదవ్,ఆరే శ్రీధర్ గౌడ్, గడ్డం చంద్రం, దండబోయిన వీరేశం, ఆకుల శ్రీనివాస్, ఎస్.కె నజీర్, రాజేష్,ర్యాకల రాజు, శ్రీనివాస్,కంసాని స్వామి, బుడిగ సత్తయ్య తదితరులుపాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని నీలం పద్మ డిమాండ్

ఆలేరు మార్చి 14 (నిజం చెపుతాం) అసెంబ్లీ సమావేశంలో గవర్నర్ కృతజ్ఞతలు తెలుపుతున్న సమయంలో బి ఆర్ఎస్ నేతలు మాట్లాడిన తీరును యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,స్టేట్ మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కో ఆర్డినేటర్ పద్మ వారి వ్యాఖ్యలను ఖండించారు. పార్లమెంటులో గాని,అసెంబ్లీలో గాని స్పీకర్ హోదాలో ఉన్న వారిని గౌరవించాలనీ,వారు ఆ సభకు సుప్రీం అని,బి ఆర్ఎస్ నాయకులు అహంకార ధోరణితో స్పీకర్ ని 'ఈ సభ నీ సొంతం కాదు' అనే పదాన్ని ఏక వచనంతో మాట్లాడి అవమానించారనీ, శాసనసభకు స్పీకర్ సుప్రీం ఆయనను క్వశ్చన్ చేసే అధికారం ఎవరికి ఉండదనీ,స్పీకర్ ని చులకనగా మాట్లాడకూడదన్నారు. దళిత బిడ్డపై అహంకారపూరితంగా మాట్లాడడం దురహంకారమని పద్మ అన్నారు. గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి వాక్యాలు



దురహంకారానికి నిదర్శనం అని దళిత అసెంబ్లీ స్పీకర్ ను అవమానించడం దురదృష్టకర మన్నారు. బేశరత్తుగా దళిత వర్గాలకు వెంటనే బిఆర్ఎస్ సభ్యులు తక్షణమే క్షమాపణ చెప్పాలని,అదేవిధంగా జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు

## లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు:జితేందర్

### -ఘన స్వాగతం పలికిన... సుబ్బురి శ్రీనివాస్

యాదగిరిగుట్ట,మార్చి14(నిజంచెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయం యొక్క విశిష్టతను తెలుసుకొని స్వర్ణ విమాన గోపురాన్ని చూసి సంబరపడిపోయారు. అనంతరం కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జితేందర్ కు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, జిల్లా అధ్యక్షులు



రవీందర్, వాజిద్,డొంకెన వెంకటేశం,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు రాజశేఖర్, జార్తాళ రాజు, బ్లాక్ కాంగ్రెస్ సేవా అధ్యక్షులు రంగా ఆంజనేయులు,అంకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..



మునుగోడు మార్చి 14 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకరన్న ఆదేశానుసారం మునుగోడు మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఎన్నడూ లేని విధంగా ఒక ఎమ్మెల్యేని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రశ్నిస్తుండగా ఒక చిన్న పదాన్ని పట్టుకొని దేశ చరిత్రలోనే ఇలాంటి సీఎం లేడు అన్నట్టుగా అసెంబ్లీ నుండి ఒక ఎమ్మెల్యే ని సస్పెండ్ చేసినందుకుగాను ఈరోజు మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండల కేంద్రం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్,ఈద శరత్ బాబు,మారగోని అంజయ్య,మేకల శ్రీనివాస్ రెడ్డి,మాదనబోయిన పరమేష్ యాదవ్, బోయ లింగస్వామి,యడవల్లి సురేష్,దోటి కరుణాకర్,అయితగోని విజయ్,ఐతరాజు పర్వతాలు,సింగం సైదులు,బండారు శ్రీనివాస్,జంగిలి సాంబయ్య,దుబ్బ రాజశేఖర్,జీడిమెట్ల జలంధర్,పందుల రాజేష్,దొమ్మటి శ్రీను,సురిగి రవి, నందిపాటి వెంకన్న,దండు మహేష్ ,యాదగిరి,వెంకన్న,ఐయితరాజు వెంకన్న,ముఖ్య నాయకులు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మిత్రులకు,శ్రేయోభిలాషులకు హోలీ పండుగ శుభాకాంక్షలు...



మునుగోడు మార్చి 14 (నిజం న్యూస్): ఈ హోలీ పర్వదినం మీ జీవితాల్లో ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, శాంతిని, విజయాన్ని మరియు సమృద్ధిని నింపాలని,ప్రేమ, స్నేహం, సద్భావనలు పెంచే ఈ హోలీ పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలసి మీరు సంతోషంగా జరుపుకోవాలని,మీ జీవితాలు ఎల్లప్పుడూ ఈ హోలీ పబ్బంలా ఉత్సాహభరితంగా కొనసాగాలని మనసారా మీ మేకల ప్రమోద్ రెడ్డి యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు కోరుకుంటూ మీకు మీ కుటుంబ సబ్యులకు హోలీ పండగ శుభాకాంక్షలు...

## మిత్రులకు,శ్రేయోభిలాషులకు హోలీ పండుగ శుభాకాంక్షలు...



మునుగోడు మార్చి 14 (నిజం న్యూస్): మునుగోడు మండలం చోల్లేడు గ్రామంలోని ఈ హోలీ పర్వదినం మీ జీవితాల్లో ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, శాంతిని, విజయాన్ని మరియు సమృద్ధిని నింపాలని,ప్రేమ, స్నేహం, సద్భావనలు పెంచే ఈ హోలీ పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలసి మీరు సంతోషంగా జరుపుకోవాలని,మీ జీవితాలు ఎల్లప్పుడూ ఈ హోలీ పబ్బంలా ఉత్సాహభరితంగా కొనసాగాలని మనసారా చొల్లేడు మాజీ ఉపసర్పంచ్ గోదల శంకర్ రెడ్డి కోరుకుంటూ మీకు మీ కుటుంబ సబ్యులకు హోలీ పండగ శుభాకాంక్షలు...

## ఆలేరు లో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి



ఆలేరు మార్చి 14 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో శుక్రవారం హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. చిన్నాపెద్దా రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో యువకులు కేరింతలు కొడుతూ.. హోలీ వేడుకలను చేసుకున్నారు. ఆలేరు లో బృందావన్ కాలనీ లో ఆలేరు మున్సిపల్ కమిషనర్ కాలని వాసులతో కలిసి రంగులు చల్లుకుంటూ వేడుకలు చేసుకున్నారు.

## ప్రభుత్వం అందుల పునర్వాస కేంద్రం కనీస సదుపాయాల కోసం ధర్నా...




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 14 :- కాకినాడ సాంబమూర్తి నగర్ నాలుగో వీధిలో కాకినాడ ప్రభుత్వ అందుల పునరావాస కేంద్రంలో కనీస సదుపాయాలు లేవని, బిల్డింగ్ గోడలు ఒరిగిపోయి ఉండడంవల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనకు గురవుతున్నామని అందువల్ల ఈరోజు జనసేన ఆవిర్భావ దినోత్సవానికి విచ్చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా సమస్యలను తీరుస్తారని ఈ విషయాన్ని ఆయనకు తెలిసే వరకు మేము ఈ ప్రాయశ్చిత్త దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. పునరావాస్ కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులను లోపలికి రానివ్వకుండా వారి ధర్నా కొనసాగిస్తున్నారు.

## 18 నుండి చిట్టి పిళ్ళారయ్య స్వామి వైభావోత్సవాలు

మచిలీపట్నం,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో. మచిలీపట్నం బుట్టాయిపేటలో వేంచేసియున్న శ్రీ చిట్టి పిళ్ళారయ్య స్వామి వారి దశమ వార్షిక వైభవోత్సచవాలు ఈ నెల 18నుండి 24వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు ఘంట శాల మురళీ మోహన శర్మ తెలిపారు. అందులో భాగంగా 18న గణపతి పూజ,గోపూజ,శ్రీ శత చండీ యాగ సంకల్పం,మహా రుద్ర యాగ సంకల్పం,శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి,శ్రీ ఆంజనేయ స్వామివారికి అభిషేకాలు, పూజలు జరుగుతాయని చెప్పారు. 19న శ్రీ గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకం,శ్రీ శత చండీ యాగం,శ్రీ మహారుద్ర యాగం జరుగుతాయని తెలిపారు 20న శ్రీ సూర్యనారాయణ స్వామివారికి అభిషేకం,అర్చన, త్రిచ మహా సౌర హోమం,21న శ్రీ గణపతి పూజ,శ్రీ మహావిష్ణు,శ్రీ సీతారామచంద్ర స్వామి వార్లకు అభిషేకాలు,అర్చనలు,శ్రీ సుదర్శన నారసింహ హోమం,రాత్రి శ్రీ శివకామేశ్వరుల కళ్యాణం జరుగుతాయని అన్నారు. 22న శ్రీ బాలాత్రిపుర సుందరి అమ్మవారికి స్నపన,శ్రీ చండీ హోమం,23న సహస్ర కలశ గోక్షీరాభిషేకము,సహస్ర మోదక గణపతి హోమం జరుగుతాయని వివరించారు. వీటితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిరోజూ జరుగుతాయని చెప్పారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నర్సంపేట పట్టణ పరిధి లో ఉత్సాహంగా హోలీ వేడుకలు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 14(నిజం న్యూస్ )హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. నర్సంపేట స్టేడియం, అంబేద్కర్ సెంటర్, సరోజినీ దేవి రోడ్, కుమ్మరి కుంట కాలనీ, తదితర కాలనీల్లో ఆనందోత్సాహాల మధ్య పండగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువతీ, యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ సందర్భంగా బీజేపీ నర్సంపేట పట్టణ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ మాజీ నాలుగవ కౌన్సిలర్ శీలం రాంబాబు తో హోలీ వేడుకలు జరుపుకొని అనంతం నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షుడు గూడూరు సందీప్ మాట్లాడుతూ నర్సంపేట ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ . ప్రజల కుటుంబాలలో రంగుల వెదజల్లే లాగా సుఖ సంతోషాలతో ఉండాలని కార్యకర్తలతో హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో చిలుక కుమార్, జగదీశ్, మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నరు.

# రాములు పార్థివ దేహానికి పూలమాలను వేసి నివాళు లర్పించిన జర్నలిస్టు ప్రతినిధులు



తొర్రూరు మార్చ్ 14(నిజం చెప్పుతాం )మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పెద్ద వంగర ఏవి న్యూస్ రిపోర్టర్ సుంచు మురళి తండ్రి అగు సంచు రాములు అనారోగ్యం కారణంతో వరంగల్ లోనీ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 10:30 ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. రాములు మరణ వార్త తెలుసుకొని మృతుని స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణ రామచందర్, మడిపెద్ది కార్తీక్, పొన్నోజు యశ్వంత్, మంద యాకమల్లు లు మాట్లాడుతూ రాములు పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నామని అన్నారు.

# హోలీ పండుగ లోసంబరాలు చేసుకున్న గ్రామ ప్రజలు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ మార్చి 14నిజాంసాగర్ మండలంలోని నరసింగపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు గ్రామ యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అజయ్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జగన్ రమేష్ గౌడ్ బొజ్జ రాజు మరియు అదే విధంగా బిఆర్ఎస్పార్టీ పెద్దలు సుదర్శన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ విట్టల్ రెడ్డి మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు బాల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గోగుల పందరి మరియు బిజెపి పెద్దలు చంద్రమోహన్ గౌడ్ రామ్ రెడ్డి బిజెపి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు

# కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హోలీ సంబరాలు

జగిత్యాల, మార్చి 14 (నిజం చెపుతాం). జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ బిఎస్ లత పలువురు ఉద్యోగ సంఘాల నాయకుల జిల్లా అధికారులతో ఘనంగాహోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు వేడుకల్లో కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ ఐఏఎస్ గారు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఉత్సవంలో అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్. లత గారు, పలు యూనియన్ సంఘాల సభ్యులు మరియు రెవెన్యూ ఎంప్లాయిస్ పాల్గొన్నారు వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దారు. రంగుల హోలీ సంబరాల్లో అందరూ భాగస్వాములై, పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వినియోగదారుల చట్టం 2019 యాక్ట్ ప్రకారం వినియోగదారుడు ప్రశ్నించేతత్వం నేర్చుకోవాలి..

## - డి గోపాల్ నారాయణ డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 14 (నిజం చెపుతాంప్రపంచ వినియోగదారుల దినోత్సవం 15 మార్చ్ 2025 ఇది ప్రపంచంలో ఈ దినము నాడు వినియోగదారుల హక్కులపై 1962లో జాన్ ఎఫ్కెన్నెడీ,అమెరికా లో వినియోగదారులకు.హక్కులను భద్రతా హక్కు సమాచార హక్కు ఎంపిక చేసుకునే హక్కు నష్టపరిహారం పొందే హక్కు.ఆరోగ్య పర్యావరణ హక్కు ప్రాథమిక అవసరాలకు ఈ హక్కులను వినియోగదారులు ఉపయోగించుకోవాలి. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయి స్పందించే బాధ్యత పర్యావరణ జాగ్రత్త .సామాజిక బాధ్యత వివేచనాత్మక మైన బాధ్యతలుగా గుర్తించాలి .భారతదేశంలో 1986 ఈ చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టారు ఈ హక్కులు భారతదేశంలో వినియోగదారులకు కల్పించడం జరిగినది ఈ చట్టాన్ని 2019 మార్పు చేయడం జరిగింది ఈ చట్టము వినియోగదారునికి ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది .ఈ ప్రపంచ వినియోగ దారుల దినోత్సవం నాడు మనమందరముచైతన్య వంతులం అయి. ఫుడ్ లో కల్తీలు మోసాల పైన ఎమ్మార్పీ. ఎక్స్పైడేట్లపైన జాగ్రత్త కలిగి ఉండాలని. ప్రతి.వినియోగదారుడు చైతన్యుడు కావాలి ఆక్టివిస్ట్ ద్వారా కాలేజీలోను పాఠశాలల్లో విద్యార్థులకు.రైతులకు అవగాహన సదస్సులను నిర్వించాలి. క్యాట్కో ద్వారా సదస్సులను నిర్వహిస్తున్న%శీ%. ఈ మధ్యనే షాద్నగర్లో ఈ చట్టంలో నష్టపోయిన వారికి డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ ద్వారా పరిహారం ఇప్పించడం జరిగింది.సాయి రెడ్డి అనే వ్యాపారవేత్త తన వేకిల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఇవ్వనందుకు ఎంబిఎన్ఆర్ డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ ఆశ్రయించాడు. ఐదు మాసాల్లో డి గోపాల్ నారాయణ డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ ద్వారా ₹65000 /డబ్బులు ఇవ్వడం జరిగింది. ఇంకొక2) కేసు రిటైర్డ్ ఎంప్లాయ్ ఈశ్వరయ్య గారు హైదరాబాద్లో గాయత్రి ట్రావెల్స్ లో కాశీ అయోధ్య టూర్ కొరకు 65 వేల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగింది. ఐదు సంవత్సరాలైనా టూర్ కు తీసుకపోకుండా రెస్పాన్స్ లేకుండా అనేక ఇబ్బందులు పెట్టడం జరిగింది. ఈశ్వరయ్య గారు స్పందించి కమీషన్ లో కేస్ ఫైల్ చేయడం జరిగింది డి గోపాల్ నారాయణ మీడియోటర్ తో తొమ్మిది మాసాల్లో డబ్బులను రిటర్న్ ఇవ్వడానికి 9% ఇంట్రెస్ట్ తో జడ్జిమెంట్ రావడం జరిగింది అలాగే 3)ఒక డాక్టర్ ఆపరేషన్ లో ప్లాస్టిక్ పైపు ఉంచి స్టిచ్ %ం%.వే యడం జరిగింది. ఒక పది రోజుల తర్వాత అది గుర్తించి ఆ వ్యక్తి రెండో ఆపరేషన్ ద్వారా పైపు తీయడం ద్వారా సుమారు ₹50000/ రూపాయలు ఖర్చు అయినది డాక్టర్ గారు రెస్పాన్స్ ఇవ్వలేదు వెంటనే కమిషన్ మీడియేటర్ గోపాల్ ద్వారా ఖర్చును 25 వేల రూపాయలురిటర్న్ ఇప్పించడం జరిగింది అలాగే ,,ఎంఆర్ఎఫ్ టైర్స్ షాప్ వాడు ఒక కారుకు టైర్స్ కొన్న ఒక నెలకి క్రాక్ వచ్చి బస్ట్ అయినది జరిగింది శభాన్ని సంప్రదించగా రాంగ్ డ్రైవింగ్ అని తెలపడం జరిగింది సంప్రదిస్తే ఒక్క మూడు రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరించి కొత్త టైలర్ ఇప్పించడం జరిగింది అలాగే మనమందరం చైతన్యమై వినియోగదారుని హక్కులను బాధ్యతలను తెలుసుకొని ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని తెలియజేస్తున్నాం వ్యాపారస్తులు ఈ మధ్యలో హోటల్స్ లో అనేక రకాలైన ఫుడ్ ఇన్స్పెక్షన్ చేయడం జరుగుతుంది రోడ్లపై ఉన్నటువంటి స్టాల్స్ లో అనేక రకాల మసాలాలు స్వీట్ హౌస్ లో కలర్స్ పాలలో యూరియా కలుపుతూ వంట నూనెల్లో అనేక రకాల కల్తీలతో వినియోదారున్ని మోసం చేయాలని చూస్తున్నారు ఈ ప్రపంచ వినియోధార దినోత్సవం సందర్భంగా ప్రతి వినియోదారుడు ప్రశ్నించే తత్వం నేర్చుకొని బిల్లును తప్ప తీసుకోవాలి హోటల్స్ ఫుడ్ ను జాగ్రత్తగా పరిశీలించి మన విద్యార్థులకు మన పిల్లలకు జంక్ ఫుడ్ గాని గప్చుప్ లు గాని ఆయిల్ ఫుడ్స్ గాని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ ఇంటి ఫుడ్ కి అలవాటు చేయాలని మంచి ఫ్రూట్స్ను చిరుధాన్యాలను ఇంటి ఫుడ్ కి అలవాటు చేయాలని మన విద్యార్థుల మన పిల్లల ఆరోగ్యాన్ని చక్కగా ఫుడ్ ద్వారానే క్రూత్ ఉంటుందని ఈ మధ్యలోనే మన దేశంలో 50% క్యాన్సర్ వ్యాధి ప్రవేశము జరిగింది జాగ్రత్త ఉండి ఆయిల్స్ జంక్ ఫుడ్స్ కల్తీ పాలు పై జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తూ ఎక్కడ నష్టం జరిగినా 2019 ఆక్ట్ ప్రకారం మోసాలు చేసే వారిపై జైలు శిక్ష విధించబడుతుంది వ్యాపారస్తులు కూడా జాగ్రత్త వహించాలని ఈ చట్టం తెలియజేస్తుంది ఈ మధ్యలోనే టీ పౌడర్ లో కల్తీలు కలిపిన వారికి జైలు శిక్ష విధించడం జరిగింది. మోసాలు చేసే వారికి కల్తీ నూనె చేసేవారికి అనేక రకమైనటువంటి జైలు శిక్ష వేయడం జరిగింది కనుక చట్టం 2019లో కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు, వినియోగదారుల కొరకు ఆరోగ్యం కొరకు ఉపయోగించుకోవాలని, తెలియజేస్తూ ప్రపంచ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ మధ్యనే బిఐఎస్ క్వాలిటీ ఆఫ్ ప్రతి జిల్లాలో ప్రతి కాలేజీలో ప్రతి వినియోగదారునికి డౌన్లోడ్ చేయడం జరిగింది. ఈ యాప్ ద్వారా ఆల్ మార్క్ లో మోసాలు ఫుడ్ లో జరిగే మోసాలు ఐఎస్ఐ ద్వారా 10 డిజిట్స్ కోడ్ ద్వారా షాపులోనే మోసాన్ని గుర్తించే ప్రక్రియ ప్రారంభమైంది చైనా వస్తువులు అని డూప్లికేట్ బస్సులు అని అమ్మినచో చట్టరీత్యా చర్య తీసుకోబడుతుంది ప్రతి వస్తువుకు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్క్ అని తూనిక శాఖ వారికి కూడా మోసాలు చేస్తే వెంటనే వారికి కూడా కఠిన చర్యలు ఉంటాయని ఈ చట్టం తెలియజేస్తుంది. నల్ల కవర్లో టీలో ప్లాస్టిక్ కప్స్ వాదములు కూడా అనేక రకాల అనారోగ్యాలు వస్తున్నాయి



కనుక హోటల్స్ వాళ్ళు జాగ్రత్త పడి గాజు గ్లాస్ లే వాడాలి కొబ్బరి బోండాలు తాగేటప్పుడు ప్లాస్టిక్ స్టాల్ వాడకూడదు. అద్దం గ్లాస్ లో పోసుకొని తాగాలి, ఐస్ క్రీములు కలర్ వేయడం వల్ల విద్యార్థులకు అనేక రకమైనటువంటి, సమస్యలు, ఏర్పడుతున్నాయి. గప్చుప్లో సేంద్రియ లవణం వల్ల పిల్లలకు క్యాల్షియం తగ్గిపోతుంది. బేకరీ షాపులో కేక్ లో వాడే క్రీమ్స్ కూడా చాలా అనారోగ్యానికి గురవుతున్నాయి. కేకులను జాగ్రత్తగా ఎక్కువ వాడరాదని దానివల్ల పిల్లల్లో విద్యార్థుల్లో అజీర్ణశక్తి పెరుగుతుందని ఈ చట్టం తెలియజేస్తుంది. ఫుడ్ ఇన్స్పెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఈ మధ్యలోనే అనేక రకాల పర్యవేక్షణ పరిశీలన చేస్తున్నారు. ఫైవ్ నేస్తున్నారు తప్పు చేసిన వాళ్ళని జైలు కూడా పంపుతున్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కనుక మనం ఒకరు ఒకరు సహకరించుకుంటూ, వ్యాపారస్తులు మోసపూరితమైన ప్రకటన చేసిన వెంటనే జైలు శిక్ష అనుభవించవలసి వస్తుంది. కనుక జాగ్రత్త ఉండాలి. వినియోదారుడు ఎప్పుడు ప్రశ్నించేతత్వం నేర్చుకోవాలి రైతు కూడా తానుకునే విత్తనాలు యూరియాను జాగ్రత్తగా కొని ఆ బిల్లును తీసుకోవాలి పంట నష్టం జరిగినప్పుడు కంపెనిపై నుంచి నష్టపరియాలు చేయడానికి చట్టంపై పడుతుంది కనుక ఈ చట్టము మనకు చాలా ఆరోగ్యానికి నష్టపరియాలం లేకుండా ఉండడానికి ఎప్పుడు మనము జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డి.గోపాల్ నారాయణ డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ షాద్ నగర్ ,హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్.

# సామాజిక ఐక్యతకు ప్రతీక హోలీ...

## - హోలీ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు
## - జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 14 (నిజం చెపుతాం)హోలీ పండుగ వేళ,రంగులు పూసుకుని, నీటి జల్లులలో తడుస్తూ ఘనంగా హోలీ వేడుకలు.అందరూ ఐక్యంగా ఎలాంటి తారతమ్య వయో భేదం లేకుండా ఆనందంగా జరుపుకునే సంబరం హోలీ అని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.శుక్రవారం రోజు ఉదయం జిల్లా పోలీసు కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హోలీ సంబురాల్లో ఎస్పీ తో పాటు డీఎస్పీలు,సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి హోలీ సంబురాల్లో మునిగితేలారు. హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు ఎస్పీని అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు కేరింతతో . పండుగ వేళ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.హోలీ సంబురాలలో జిల్లాలోని పాత్రికేయులు మరియు సాహితి కళావేదిక ప్రతినిధులు పోలీసు కార్యాలయానికి చేరుకోని ఎస్పీ గారు పరస్పర ఇరువురు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో



ప్రత్యేకమైన స్థానం కలిగి రంగులతో సామాజిక ఐక్యతతో ఆనందాన్నివ్యక్తపరిచే పండుగగా ఆయన అభివర్ణించారు.ఇలా కలసి మెలసి ఆడటం వల్ల అందరికీ తమ బాల్యం గుర్తు వస్తుందని తన చిన్ననాటి విషయాలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. ఉట్టి కొట్టడం లాంటి ఒక వేడుకను నిర్వహించి అందులో విజేత అయిన కు ఐదు వేల రూపాయల నగదు బహుమతి ని ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు.ఇక ఈ హోలీ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాల్లో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం పోలీసుల బాధ్యత.కాబట్టి కొంతమంది పోలీసులు మాత్రమే ఈ హోలీ ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. మిగతా పోలీసులు



మొత్తం కూడా హోలీ పండుగ రోజు శాంతి భద్రతలు లోపించకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటులో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సిఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎస్సైలు, జర్నలిస్టులు, గుండ్రాతి మధు గౌడ్, మాధవరావు, కే, రవిశంకర్, రాజు, ప్రశాంత్, విజయ్, మన్యం, భాస్కర్, రవికాంత్, ఆంజనేయులు, దినేష్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, పోలీసు సిబ్బంది, అధిక సంఖ్యలో హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని పాల్గొన్నారు,

# ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

మహబూబాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి 14,( నిజం న్యూస్).ఉషోదయవాకర్సఅసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు రంగులు చల్లుకొని ,పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించే ఆయా కూడళ్ళలో హెులి శుభాకాంక్షలుతెలియపరిచారుఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ ముఖ్య సలహాదారులు డాక్టర్ సి హెచ్ దేవి రెడ్డి మాట్లాడుతూ, కుల,మత, వర్గ ,ప్రాంత భేదాలు లేకుండా సోదర భావంతో ఆనందోత్సాహాలతో జరుపుకునేటువంటి రంగుల పండుగ హోలీ, ప్రజలలో సమైక్యతను, సమగ్రతను, మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు పాలబిందెల మల్లయ్య, ఆకుల శ%శీ%బయ్య, తండ సదానందం,నల్లు సుధాకర్ రెడ్డి బొడ్డుపల్లి ఉపేంద్రం ,కళ్లెం వెంకటరెడ్డి దాసరి ప్రసాద్ సాధు మైపాల్ రెడ్డి కాపరబోయిన శ్రీనివాస్ , పమ్మిరాజు, యిమ్మడి కృష్ణమూర్తి, కన్నా అశోక్ బాబు ,సుంకరి పరంధామయ్య, నాళ్ల నరసింహారావు, సుంకర వెంకటేశ్వర్లు కోట కనకయ్య , కామ సంజీవరావు లక్ష్మయ్య వేణు,కుమార్, రాజేందర్ జంగం రవి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 14 (నిజం చెబుతాం )బడ్జెట్ సమావేశాల సెషన్ నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. దానిలో భాగంగా యీ సి ఐ యల్ ఏక్స రోడ్ వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నేతలతో కలిసి ధర్నా నిర్వహించారు.పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీశ్వర్ రెడ్డిని ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, మహిపాల్ రెడ్డి నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, బద్రుద్దీన్ , బాబు యాదవ్ , మనెమ్మ,భాస్కర్,అన్య బాల కృష్ణ, నర్సింగ్ రావు, పిట్టల నరేష్ , మధు సుదన్ రెడ్డి, మోహన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే

### - రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్



తుంగతుర్తి, మార్చి 14 నిజం చెపుతాంతుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అధ్యక్షతన ఈనెల 16న జరిగే కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కోరారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఇట్టి సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల బుచ్చిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,నాగారం మండల అధ్యక్షుడు తోడుచు లింగయ్య, మద్దిరాల అధ్యక్షుడు అవిలమల్ల యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము జోహార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్,జిల్లా నాయకులు దాసరి శ్రీను,కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్, బొడ్డు వెంకట్,మంగళపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హోలీ వేడుకల్లో పాల్గొన్న బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు...



### - చల్లశ్రీలతరెడ్డి



నేరేడుచర్ల మార్చి, 15 (నిజం చెపుతాం న్యూస్):హుజూర్నగర్ నియోజకవర్గ నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి హోలీ సంబరాలలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి.అనంతరం హోలీ పండుగ రంగురంగుల కొత్త ఉత్సాహాన్ని ప్రతి ఒక్కరి జీవితంలో నింపాలని, స్వీట్స్ పంపిణి చేసారు.ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హోలీ పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకుంటున్న అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను సమున్నతంగా నిలబెడుతున్న పండుగ హోలీ అన్నారు.ఈపండుగనుఘనంగాజరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అదేవిదంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి బిజెపి నాయకులు, సంకలమద్దిసత్యనారాయణ రెడ్డి,పాలకీడు అధ్యక్షులు నర్రి. నాయక్, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు తాళ్ల. నరేందర్ రెడ్డి, మెట్టు. శ్రీనివాస్ రెడ్డి, జూలూరి. అశోక్, కాంపెల్లి. నరాయణరెడ్డి,ఉరిమల్ల.రామూర్తి,ఏమిరెడ్డి.శంకర్రెడ్డి,కాలం.నాగయ్య,అంబటి. నాగయ్య, కడారి. ఎల్లయ్య, దేవిరెడ్డి. నాగిరెడ్డి, కొణతం.కిరణ్ రెడ్డి, కాల్వ. సైదులు, కొణతం. జ్యోతి, కాలం. శైలజ, ఏమిరెడ్డి. శోభ పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## పోలీసు బాసులతో హెూలీ సంబరాలు జరుపు కున్న శ్రీనివాస్ నాయక్

**- అత్యంత ఉత్సా హంగా తన మిత్రులతో కలిసి పోలీస్ అధికారులతో ఘనంగా హెూలీ సంబ రాలు జరుపు కున్న "నిజం స్టేట్ బ్యూరో" శ్రీనివాసు నాయక్.**

**- జిల్లా లోని ఎస్పి, డి.ఎస్.పి, ఇతర పోలీసు అధికారులతో హెూలీ సంబరాలలో పాలు పంచుకున్న శ్రీనివాస్ నాయక్.**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 14, (నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలో యువత హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. "నిజం దినపత్రిక" స్టేట్ బ్యూరో శ్రీనివాస్ నాయక్ జిల్లాలోని ఎస్ పి, సుధీర్ రామ్నాథ్ కేక, డి.ఎస్.పి, తిరుపతిరావు, పట్టణ సీఐ దేవేందర్, కురివి ఎస్సై, సతీష్, నెల్లికుదురు ఎస్సై, రమేష్ బాబు, మరిపెడ బంగ్లా ఎస్సై, సతీష్ గౌడ్, నరసింహుల పేట ఎస్ఐ, సురేష్, గార్లతో శుక్రవారం సంబరాలు జరుపు కున్నారు. కుల, మత, వర్గ, ప్రాంత భేదాలు లేకుండా సోదర భావంతో ఆనందోత్సవాల తో జరుపుకునేటటువంటి రంగుల పండుగ ఈ హెూలీ అని నాయక్ అన్నారు. ప్రజల సమైక్యతను, సమగ్రతను, మతసామరస్యాన్ని పెంపొందించేది ఈ హెూలీ అని శ్రీనివాసు నాయక్ అన్నారు. ఈ సంవత్సరం జరుపుకున్న ఈ హెూలీ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, జీవితంలో మరుపు రానీ గుర్తుగా ఉండిపోయే విధంగా జరుపుకున్నామని శ్రీనివాసు నాయక్ "నిజం "దినపత్రిక ప్రతినిధికి తెలిపాడు.

## కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హెూలీ సంబరాలు

జగిత్యాల, మార్చి 14 (నిజం చెపుతాం). జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ బిఎస్ లత పలువురు ఉద్యోగ సంఘాల నాయకుల జిల్లా అధికారులతో ఘనంగాహెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు వేడుకల్లో కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ ఐఏఎస్ గారు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఉత్సవంలో అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్. లత గారు, పలు యూనియన్ సంఘాల సభ్యులు మరియు రెవెన్యూ ఎంప్లాయిస్ పాల్గొన్నారు వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దారు. రంగుల హెూలీ సంబరాల్లో అందరూ భాగస్వాములై, పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

### - హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావుఆధ్వర్యంలో.



నేరేడుచర్ల మార్చి 15 నిజం చెపుతాం న్యూస్ :హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని హుజూర్నగర్ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లో జనసే పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి నేరేడుచర్ల మున్సిపాలిటీ లో స్థానిక ప్రధాన కూడలి లో జనసే పార్టీ ఆవిర్భావ సందర్భంగా కేక్ కట్ చేసి, పెరుగు అన్నం పంపిణీ చేసిన నేరేడుచర్ల జనసైనికులు,ఈ సందర్భంగా జనసే పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ 2014 లో పార్టీ స్థాపించారు అని అన్నారు, గత ఎన్నికల్లో 2024 లో ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 100% విజయం తో దేశం లో నే రికార్డ్ విజయాన్ని సాధించిన మొదటి పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు.. రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా పార్టీ బలో పేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తంచేశారు.. ఈ కార్యక్రమం లో సరికొప్పుల నాగేశ్వరరావు, కొమర్రాజు శ్రీను, తిగుళ్ల సాయి చరణ్, వాసు నాయుడు, జంపాల అనిల్, రాకేష్, అంజి, రవి, పవన్ కళ్యాణ్, సోమేష్ జనసైనికులు పాల్గొన్నారు

## తుంగతుర్తి లో ఘనంగా హెూలీ పండుగ వేడుకలు



తుంగతుర్తి మార్చి 14 నిజం చెపుతాంహెూలీ పండుగను పురస్కరించుకునే మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో పెద్ద ఎత్తున యువత మహిళలు రంగులు చేతబట్టి ఒకరికొకరు పూసుకొని డాన్సులు వేస్తూ హెూలీ పండుగ నిర్వహించారు. దీనిలో భాగంగా తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ఎస్ఐ క్రాంతి కుమార్ తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డిసిసిబి డైరెక్టర్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ పట్టణ అధ్యక్షుడు రాంబాబు సీనియర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోలేపాక రామచంద్రులకు తుంగతుర్తి ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా హెూలీ పండగ సంబరాలు...



### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల మార్చి,15 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి హెూలీ సంబరాలలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి హెూలీ పండుగ రంగురంగుల కొత్త ఉత్సాహాన్ని ప్రతి ఒక్కరి జీవితంలో నింపాలని అన్నారు.హెూలీ పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకుంటు.సంస్కృతి,సంప్రదాయాలను సమున్నతంగా నిలబెడుతున్న పండుగ హెూలీ పండగ అన్నారు. ఈ పండుగను ఘనంగా జరుపుకోవడంసంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య, చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్య మార్కెట్ కమిటీడైరెక్టర్ మచ్చ శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, రాచకొండ అజయ్, మాజీ సర్పంచ్ ఆకార వెంకటేశ్వర్లు , జంగిలి వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులుకొణతం కృష్ణారెడ్డి,కాంపల్లి వెంకట్ రెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి,గుంటూరు శ్రీనివాస్, గజ్జల కోటేశ్వరరావు, యల్లం చెరువు రవీందర్ రెడ్డి, కిరణ్ నాయక్, తాళ్ల రవీందర్ రెడ్డి, సంకల మద్ది లీలామనుషరెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, రాము గౌడ్, కాసాని సైదులు గౌడ్, సుబ్బారావు, జంగయ్య, నగేష్,రామ్మూర్తి, కర్ణం వినోద్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ చింతలచెరువు సైదులు, వీరబాబు,ఘంట సైదులు, సాయికుమార్, పొన్నం సుఖేందర్ గౌడ్, సతీష్,తదితరులు పాల్గొన్నారు

## జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందుకు నిరసన



### - ప్రశ్నించే గొంతుకలను ఇలా సస్పెండ్ చేస్తే ఊరుకోం.

### - బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు.

నేరేడుచర్ల మార్చి 15 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల బిఆర్ఎస్ నాయకులుఅసెంబ్లీలో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేసినందుకు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, నియోజకవర్గ బిఆర్ఎస్ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశానుసారం .అసెంబ్లీలో ఏకపక్షంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి బడ్జెట్ సమావేశాల వరకు అన్యాయంగా సస్పెండ్ చేసినందుకు గాను ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం.అరిబండి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏకపక్షంగా జగదీష్ రెడ్డి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుండి సస్పెండ్ చేయటం దుర్మార్గమని, సస్పెండును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు



హుజూర్ నగర్ మార్చి 14 నిజం చెపుతాం న్యూస్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి, హుజూర్నగర్ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ లో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలు అర్ధసత్యాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ఎత్తి చూపుతున్న జగదీశ్ రెడ్డి ని కుట్రపూరితంగానే రేవంత్ సర్కార్ డైవర్షన్ డ్రామాతో సస్పెండ్ చేయించిందని ధ్వజమెత్తారు కనీసం అసెంబ్లీ రికార్డులు పరిశీలిద్దాం అని కోరిన స్పీకర్ పట్టించుకోకుండా సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించడమే అన్నారు ఎమ్మెల్యే పై విధించిన సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు మాట్లాడుతూ సభలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నోరు నొక్కి వేయడానికి అనని మాటలు అన్నట్టుగా చిత్రీకరిస్తున్నారు అన్నారు సభలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ కుట్రకు తెర లేపారు అన్నారు రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ కె.ఎల్.ఎన్.రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు పల్లె నాగిరెడ్డి గల్లా సైదులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి షేక్ అలీ కీత జయమ్మ ధనమూర్తి పత్తిపాటి రమ్య నాగరాజు మాజీ వైస్ ఎంపీపీలు మల్లెపల్లి వీరబాబు రెక్కల శాంబిరెడ్డి ములకలపల్లి రాంబాబు పార్టీ నాయకులు గువ్వల వీరన్న నందిరెడ్డి సైదిరెడ్డి వీరమల్ల సుందరయ్య తోట బిక్షం కృష్ణమోహన్ హుస్సేన్ మియా అశోక్ మట్టయ్య రవీందర్ అంజి శిగం సత్యనారాయణ కట్టా సతీష్ నరసింహారావు నాగరాజు శ్రీను రాము రాజశేఖర్ రెడ్డి సుందర్ దావీదు వీరబాబు మహమ్మద్ శంబయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరు యాత్ర

గరిడేపల్లి మార్చి14(నిజం చెపుతాం) సిపిఎం పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం జుట్టుకొండ కలమ్మ అధ్యక్షతన జరిగినది. శుక్రవారం రోజు గరిడేపల్లి మండలం కీతవారి గూడెం లో జరిగిన కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి అమలు చేయలేదని వీటి పరిష్కారం కోసం నేటి నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం పేరుతో పోయి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయనున్నట్టు మండల కార్యదర్శి యాకూబ్ అన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని ప్రతి పేదవాడికి ఆత్మ భరోసా పేరుతో సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం లేదని, పెన్షన్లు ఊసే ఎత్తడం లేదని, రుణమాఫీ కూడా కాలేదని, ఉచిత గ్యాస్ ఊసేలేదని, ఈ సమస్యల పై సిపిఎమ్ పార్టీ ఇంటింటి సర్వే నిర్వహించి ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు గ్రామ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి తరువాత మండల తహసీల్దార్ కు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, దోసపాటి బిక్షం, బి శ్రీనివాస్, సోమయ్య, బిక్షం, వెంకటేశ్వర్లు, అర్జున్, శ్రీనివాస్, నారాయణ, అంబటి బిక్షం, పఠాన్ మైబెల్లి, సారెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో గోమాత పూజ



హుజూర్ నగర్ మార్చి 14 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును,శుక్రవారం సందర్భంగా ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది, తదుపరి శ్రీ గోదా వేణుగోపాల భజన మండలి వారిచే భజన కార్యక్రమం జరిగినదిగోపూజ కు సహకరించిన భక్తులు:- మంచాల శ్రీధర్ ధర్మపత్ని కవిత దంపతులు, పూసపాటి వేదాద్రి ధర్మపత్ని జ్యోతి దంపతులు, మిరియాల నవీన్ కుమార్ ధర్మపత్ని వరలక్ష్మి దంపతులు, ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని గోపాలం. సురభి సైదులు. మామిళ్ల శ్రీనివాసరావు. వెంకటేశ్వర్లు. వీరస్వామి. వెంకయ్య. ఉదయ్. ముడుంబై లక్ష్మి. యలమంచమ్మ. పద్మావతి. శ్రీలత. లక్ష్మమ్మ. నాగమణి. మాధవిఆలయ సిబ్బంది,లి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా హెూలీ మహెూత్సవ వేడుకలు



గరిడేపల్లి మార్చి 14(నిజం చెపుతాం) మండలంలో అన్ని గ్రామాలలో హోలీ మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద బేధం లేకుండా ప్రశాంత వాతావరణం లో ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో సాంప్రదాయ పద్ధతిలో హెూలీ పండుగ జరుపుకున్నారు. చెడు పై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకొనే హోలీ పండుగ రోజున గరిడేపల్లి లో గుండాలమ్మ తల్లి దేవాలయం వద్ద అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు మంచిని గుర్తించి మానవత విలువలను కాపాడే విధంగా ఒకరిని ఒకరు గౌరవించి ప్రేమను రాగాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్దలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో ఘనంగా హెూలీ సంబరాలు

మాడ్గుల మార్చి 14 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్,పాతబ్రాహ్మణపల్లి,అప్పారెడ్డిపల్లి,నాగిళ్ళ,ఆర్కపల్లి, అవురు పల్లి,అందుగుల, నర్సాయపల్లి,కొలుకులపల్లి, కలకొండ,చంద్రాయన్ పల్లి,గిరి కొత్తపల్లి వీటితో పాటు మండలంలోని తండాలు, ఆయా గ్రామాలలో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ వేడుకలలో ఆయా గ్రామాలకు సంబంధించిన వివిధ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఆనందోత్సాహాల మధ్య హెూలీ పండగ





**- చిన్నారుల కేరింతలు**
**- యువకుల సంబరాలు**
**- ఎమ్మెల్యే ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన బారసా నాయకులు**

తలమడుగు మార్చి 14 ( నిజం చెపుతం ) :హెూలీ వేడుకలను మండల ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సంప్రదాయం ప్రకారం గురువారం రాత్రి కామదహనం చేసి మరుసటి శుక్రవారం ఉదయమే హెూలీ జరుపుకున్నారు. చిన్నా,పెద్దా తేడా లేకుండా అందరు పండగలో పాల్గొన్నారు. స్నేహితులు బంధువులు ఒకరికి ఒకరు రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండే చిన్నారులు రంగులు తీసుకోని తమ స్నేహితులకు ఆత్మీయులకు రంగులు పుస్తూ హెూలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. యువకులు డీజే చప్పుళ్లతో మోత మోగించారు చిన్న పెద్ద తేడా లేకుండా అందరు సంబరంగా గడిపారు. చాలా వరకు హెూలీ పండగ లో సహజరంగులకే చాలా ప్రాధాన్యం ఇచ్చారు.తలమడుగు మండల బారసా నాయకులు హెూలీ పండగ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను అయన నివాసం లో కలిశారు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసి ఒకరికొకరు రంగులు చాలుకున్నారు. అలాగే మాజీ డైరీ చైర్మన్ లోక భూమా రెడ్డి ని కలసి పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో బారసా మండల కన్వీనర్ తోట వెంకటేష్ బారసా ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నిత్యడి గంగాధర్ సీనియర్ నాయకులు నిమ్మల సుదర్శన్ రెడ్డి గోక ప్రకాష్ రెడ్డి లాస్మ రెడ్డి మోతె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

**లోకేశ్వరం, మార్చి 14 (నిజం చెపుతాం )** లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. యువకులు, పెద్దలు మరియు చిన్నారులు కేరింతలతో డీజే పాటలతో నృత్యాలతో చిన్న పెద్ద తేడా లేకుండా బంధువులతో, స్నేహితులతో ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాల మధ్య పండుగనుఘనంగా జరుపుకున్నారు.








**నిర్మల్ డివిజన్ (ప్రతినిధి, మార్చి14,(నిజం చెపుతాం)**హెూలీ పండుగ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున హెూలీ పండుగ లో భాగంగా రంగులు పూస్తూ ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా మహిళలు ఉపాధి కూలీ పని చేస్తూ హెూలీ పండుగ సంబరాలు నిర్వహించారు .ఒకరికొకరు మహిళలలు, నాయకులు , యువకులు రంగులు పూస్తూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**నిర్మల్ డివిజన్ (ప్రతినిధి, మార్చి14,(నిజం చెపుతాం)**హెూలీ పండుగ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున హెూలీ పండుగ లో భాగంగా రంగులు పూస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు మహిళలలు, నాయకులు, యువకులు రంగులు పూస్తూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# ఘనంగా అప్పారెడ్డిపల్లిలో లక్ష్మీనరసింహస్వామి పెద్ద రథోత్సవం

మాడ్గుల మార్చి14(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున స్వామి వారి ఉత్సాహ విగ్రహాలతో పూలతో అలంకరించిన పెద్ద రథోత్సవం స్వామివారి నామస్మరణల మధ్య కనుల పండుగగా జరిగింది.గురువారం రాత్రి జానపద గాయకుడు జంగిరెడ్డి,గబ్బర్ సింగ్ సినీ కళాకారుల ఆటపాటల కార్యక్రమాన్ని దేవస్థానం కమిటీ ఘనంగా నిర్వహించింది.ఈ ఉత్సవాల సందర్భంగా నాలుగు రోజులపాటు పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన స్వామివారి బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని దోపుతో వేద పండితులు ఉత్సవాలకు ముగింపు పలికారు.ఈకార్యక్రమాలలో రాష్ట్ర బిజెపి నాయకులు తల్లోజు ఆచారి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుద్దపల్లి మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, శ్రీ సుదర్శన కృష్ణ ఫౌండేషన్, ఆలయ కమిటీ చైర్మన్ గౌరవరం వెంకటరెడ్డి,తాజా మాజీ ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డి,బిజెపి మీడియా ప్రతినిధి వానర సేన నాయకులు నామ రామ్ రెడ్డి,ఎన్నారై గోవిందు రవీందర్,ప్యాక్స్ డైరెక్టర్లు బొజ్జ జగ్పాల్ రెడ్డి, ఉడుతల యాదయ్య గౌడ్,కొప్పుల జగన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు తోట చంద్రయ్య యాదవ్, గోవిందు సురేందర్,పల్లేటి యాదయ్య, కాస వెంకటయ్య కురుమ, ఉడతల చంద్రయ్య గౌడ్, కాసోజు విష్ణువర్ధనాచారి, నాగిళ్ళ మహబూబ్,బిఆర్ఎస్ నాయకులు పల్లేటి యాదయ్య,గోవిందు నరేందర్, ఉడతల యాదయ్య గౌడ్, బన్నే యాదయ్య,తోట వెంకటయ్య యాదవ్, పోలేపల్లి శ్రీను,బిజెపి నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ ఉడుతల యాదయ్య గౌడ్,కొత్తపల్లి పెద్దయ్య గౌడ్,ఎలిమినేటి వెంకటయ్యగౌడ్, తాజా మాజీ వార్డు సభ్యులు



పందుల మహేష్ గౌడ్ లతోపాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు,అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.హా

# గ్రూప్ 2 సాధించిన గోపాలరావును అభినందించిన బీపీ నాయక్

**- జాతీయస్థాయిలో అత్యున్నత ఉద్యోగాలు సాధించే సత్తా మన గ్రామీణ యువతకు ఉంది:**
**- నిర్దేశమైన లక్ష్యం సరైన ఏకాగ్రత పట్టు వీడని ప్రయత్నం తో ఏదైనా సాధ్యమే..**

బోనకల్: మార్చి 14. నిజం చెపుతాం:బోనకల్ మండలం జానకిపురం నుండి గ్రూప్ 2 ఫలితాల్లో 652 ర్యాంకు సాధించి అత్యున్నత ఉద్యోగాన్ని సాధించిన కోట గోపాల్ రావు ను శుక్రవారం శాలువతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువనేత బిపి నాయక్. స్థానిక గ్రామపంచాయతీ




కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి అత్యంత ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీ పరీక్షలలో సత్తా చాటడం నిజంగా శుభ పరిణామం అని, గోపాలరావు చేసిన కృషి అభినందనీయమని గ్రూప్ 1 కూడా సాధించాలని అభిలాషించారు. ఈ సందర్భంగా గోపాలరావు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి సన్మానించారు. సరైన ఏకాగ్రత, పట్టుదలతో కూడిన ప్రయత్నం , నిర్దేశమైన లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమేనని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో యనమద్ది వెంకటేశ్వరరావు, తన్నీరు నరసింహారావు, గోగుల వెంకటేశ్వర్లు, గంగుల పాపారావు, బీరెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు ...

**- అయ్యప్ప బృందం చే మహా అన్నదాన కార్యక్రమం**

బోనకల్, మార్చి 14 . నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామ అయ్యప్ప స్వామి భక్తి బృందం వారు అయ్యప్ప జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ సందర్భంగా శుక్రవారం లక్ష్మీపురం శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్త బృందం అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేక అర్చనలు, భక్తి శ్రద్ధలతో చేసి, అనంతరం మహానదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించి భక్తి పారవశ్యంతో తరించారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప బృందం సభ్యులు, చింతల గోవిందరావు, నంద, మేడేపల్లి శ్రీనివాస చారి, మేడేపల్లి రామకోటయ్యచారి, వేముల వీరభద్ర%శీ%, పులుసు నరేంద్ర, పులుసు రాజా, నల్లమోతు సురేష్, వేణు, గోపి, తదితర అయ్యప్ప భక్తి బృందం పాల్గొన్నారు



## ఎలక్ట్రిషన్ షాపులోకి.. దూసుకుపోయిన టాటా మ్యాజిక్...



### -ప్రాణాలతో బయటపడ్డ.. షాపు యజమానులు..

చర్ల మార్చి 14( నిజం న్యూస్) మండల కేంద్రంలోని గొల్ల కట్ట ఆంజనేయ స్వామి సమీపంలో ఎలక్ట్రిషన్ షాప్. వాటర్ సైకిల్ మెకానిక్ షెడ్ లోకి ఏపి 37 టీవీ 45 52 నెంబరు గల టాటా మ్యాజిక్ దూసుకుపోయి మోటర్ మెకానిక్ షాప్ కూలిపోగా అక్కడ కుర్చీలో ఉన్న తోటపల్లి శంకరమ్మకు తలకు గాయాలు అయ్యాయి మోటార్ సైకిల్ మెకానిక్ ప్రసాద్కు ఎలక్ట్రిషన్ షాప్ వాసుకు స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. శంకరమ్మ ను చర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు టాటా మ్యాజిక్ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అక్కడి ప్రజలు తెలిపారు. షాపు యజమానులు డ్రైవర్ ను పోలీస్ స్టేషన్లో అప్పగించారు.

## విపత్తు నేర్పే పాఠం..

ఇటీవల కాలపు ప్రపంచ అతి పెద్ద ఆరోగ్య విపత్తు కోవిడ్ 19ని ఎదుర్కొని అప్పుడే ఐదేళ్లు గడిచిపోయాయి. 2020 మార్చి 11వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) కోవిడ్ని పెను విపత్తుగా ప్రకటించటంతో అన్ని దేశాలూ అప్రమత్తమయ్యాయి. దేశాల మధ్య, పట్టణాలు నగరాల మధ్య, గ్రామాల మధ్య, ఆఖరికి మనిషికీ మనిషికి మధ్య భౌతిక దూరం అనివార్యమై, కనీవినీ ఎరగని పరిస్థితి నెలకొంది. ఎల్లెడలా భయాందోళనలు అలముకున్నాయి. రోజువారీ జీవనం అస్తవ్యస్తమైపోయింది. మన దేశంలో మోడీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు ఏర్పాట్లూ చేయకుండానే లాక్డౌన్ ప్రకటించటంతో కోట్లాదిమంది వలస కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షలాది మంది రోజుల తరబడి వందల కిలోమీటర్ల దూరం నడిచి, నానా ఇక్కట్లూ ఎదుర్కొన్నారు. అలాంటి సమయంలో దాహార్తికి నీరై, పగుళ్లు దేరిన కాళ్లకు చెప్పులై, నెత్తిన గొడుగులై, ఆకలికి ఇంత అన్నమై వలస జీవులను ఆదుకోవటానికి తోటి మనుషులు తోడై నిలిచిన తీరు గొప్ప మానవతా దృక్పథానికి అద్దం పట్టింది.కోవిడ్ రెండో దశలో వ్యాధి ప్రభావం ఎక్కువై, మరణాలు సంభవించినప్పుడు కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల ధనదాహం కంపరం పుట్టించింది. ఆధునిక వైద్య విజ్ఞానంతో ఆదుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు కంచాలు వాయించమని, చప్పట్లు కొట్టమని, దీపాలు వెలిగించమని చేసిన ప్రహసనం ప్రపంచం ముందు నవ్వుల పాలైంది. విపత్తు తీవ్రతను తక్కువగా అంచనా వేసి, ప్రజల ప్రాణాలను పరిహాసం చేసిన దేశాధినేతల్లో అప్పటి, ఇప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఉన్నాడు. ఘోర విపత్తు సమయంలోనూ ఆరోపణలూ అత్యోక్తులతో కాలహరణం చేయడం మన పాలకుల దగ్గరా కనపడింది. ప్రమాద తీవ్రతను, మరణాలను దాచిపెట్టటానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. దేశంలో దాదాపు 4 లక్షల 74 వేల మంది మరణించారని మోడీ ప్రభుత్వం ప్రకటిస్తే– భారతదేశంలో మరణాల సంఖ్య 47 లక్షల వరకూ ఉందని డబ్ల్యుహెచ్ఒ వెల్లడించింది. విపత్తు వేళ దాపరికమూ, గొప్పల వ్యాఖ్యానమూ కొనసాగిస్తే– అవసరమైన చర్యలు చేపట్టడం సాధ్యం కాకుండాపోతుందని కోవిడ్ అనుభవం తేటతెల్లం చేసింది. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీ, పంపిణీ విషయాల్లో సామ్రాజ్యవాద దేశాలు లాభాల దృష్టితో వ్యవహరించాయి. చిన్న దేశమైన సోషలిస్టు క్యూబా అందుకు భిన్నంగా వ్యాక్సిన్ను, తమ వైద్య బృందాల సేవలనూ పలు దేశాలకు నేరుగా అందించింది.శాస్త్రవేత్తలు, వైద్యులు, నర్సులు, పారిశుధ్య కార్మికులు తదితరుల నిరంతర కృషితోనూ, సేవలతోనూ ప్రపంచం విజయవంతంగా కోవిడ్ మహమ్మారిని తిప్పికొట్టింది. వైద్య వైజ్ఞానిక రంగం ఇలాంటి విపత్తులను ఎదుర్కొని, పైచేయి సాధిస్తుందని మరోసారి రుజువైంది. వ్యవస్థలను, కుటుంబాలను కోవిడ్ అనేక విధాల నష్టపరిచినా చిట్టచివరకు దానినుంచి బయటపడి ముందుకు సాగటం మానవ సమాజ సమిష్టి విజయం.అయితే, ఇలాంటి ఘోర ఆరోగ్య విపత్తు నుంచి దేశాలూ ప్రభుత్వాలూ ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవాలి. వ్యవస్థలు కార్పొరేటు శక్తుల చేతుల్లో ఉండడం, స్వార్థం, బాధ్యతారాహిత్యం, పర్యావరణ హననం వంటివి విపత్తుల వేళ కష్టాలను మరింత పెంచుతాయని గ్రహించాలి. ప్రతి వైపరీత్యంలోనూ కాసులు గడించుకునే కార్పొరేట్ వ్యాపార నమూనా సర్వజన హితానికి ఏమాత్రమూ పనికి రాదని అర్థం చేసుకోవాలి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు ఆదుకునేది, అస్త్రశస్త్రాలను అందించేది వైజ్ఞానిక శాస్త్రం, శాస్త్రీయమైన సమిష్టి ఆచరణ తప్ప–గతాలూ, వాటి గొప్పతనాలూ కానేకాదని ఒప్పుకోవాలి. కానీ, పాలకులకు అలాంటి పాఠాలు తలకెక్కినట్టు లేదు. ఆరోగ్య ఆపత్కాలంలో కీలకంగా వ్యవహరించాల్సిన ప్రపంచ ఆరోగ్య సంస్థను బలోపేతం చేసే బదులు దానిని నిర్వీర్యపర్చటానికే అమెరికా పూనుకుంటోంది. మనదేశంలోనూ విద్యా వైద్య వైజ్ఞానిక రంగాల్లో పరిశోధనలు పెంచి, ఆయా వ్యవస్థలను మెరుగుపర్చటానికి తగిన నిధుల కేటాయింపు జరగటం లేదు. విపత్తులువిరుచుకుపడ్డప్పుడు హడావిడి పడడం కాదుబీ అవి

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..







### - దేవనగరం గ్రామంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు - తరలివచ్చిన భక్తులు

చర్ల మార్చి 14 (నిజం న్యూస్)భక్తజన సందోహం నడుమ అలివేలు మంగమ్మలను వెంకటేశ్వర స్వామి మనువడాడు.చర్ల మండలం లక్ష్మికాలనీ పంచాయతీ పరిధిలోని దేవనగరం గుట్టల్లో వెలిసి యున్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం కనువిందుగా సాగింది.వేదపండితుల మంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.పరిసరా గ్రామాల ప్రజలతో పాటు సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ప్రతియేటా జరిగే ఈ వేడుకలు ఈ ఏడాది సైతం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు.కళ్యాణ సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు..

## కిరాణ షాపులపై మాడ్గుల పోలీసులు దాడులు

### - మద్యం స్వాధీనం పలువురుపై కేసు నమోదు..
### వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్ స్పెక్టర్ వేణుగోపాల్ రావు..







మాడ్గుల మార్చి 14 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు నాగిళ్ళ గ్రామంలో కిరాణా షాపులపై శుక్రవారం దాడులు చేసి అక్రమంగా నిలువ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ వేణుగోపాల్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన అంబల్ల యాదయ్య కిరాణా షాప్ లో అక్రమంగా నిర్వహించిన 13.3 లీటర్ల విస్కీ,50.7 లీటర్ల బీర్లు,ఈర్లపల్లి శ్రీనివాస్ కిరాణా షాప్ లో 5.79 లీటర్ల విస్కీ,15.6 లీటర్ల బీర్లు అదేవిధంగా నాగిళ్ళ గ్రామానికి చెందిన అగిర్ చంద్రశేఖర్ కిరాణా షాప్ పై దాడులు నిర్వహించి 12.7 లీటర్ల విస్కీ3,9 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకొని మూడు కిరాణా షాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వేణుగోపాల రావు చెప్పారు.

## రాజాసింగ్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి దొరికిపోయారు... రహస్య సమావేశం సిగ్గుచేటు: కేటీఆర్

### - బీజేపీ నేతలతో రహస్యంగా సమావేశం కావడం సిగ్గుపడాల్సిన విషయమన్న కేటీఆర్
### - ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి చీకటి సమావేశాలు పెట్టడమేమిటని ప్రశ్న
### - దిక్కుమాలిన చిల్లర రాజకీయాలు తెలంగాణ నేలపై ఇంత వరకు చూడలేదని వ్యాఖ్య



తెలంగాణ బీజేపీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్యంగా సమావేశం కావడం సిగ్గుపడాల్సిన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులు ఉన్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకునే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.తెలంగాణ బీజేపీకి చెందిన కొందరు నాయకులు రేవంత్ రెడ్డితో రహస్యంగా భేటీ అవుతున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ఆరోపణలు చేసినట్టు వచ్చిన పత్రికా కథనాన్ని తన 'ఎక్స్' వేదికగా పంచుకున్న కేటీఆర్ విమర్శలు గుప్పించారు."బీజేపీ నేతలతో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు..!" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి సమావేశాలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయాలు తెలంగాణ నేలపై ఇంత వరకు ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు.ఒకవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్లు పోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఏ గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో దమ్ముంటే ముఖ్యమంత్రి బయటపెట్టాలని కేటీఆర్ నిలదీశారు.పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా, ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని ముఖ్యమంత్రికి, ఈ రహస్య సమావేశాలకు మాత్రం సమయం దొరకడం క్షమించలేని ద్రోహమని అన్నారు. అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే ముఖ్యమంత్రి బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదని పేర్కొన్నారు. రెండు ఢిల్లీ పార్టీలకు తెలంగాణ సమాజం కర్రు కాల్చి వాతపెడుతుందని ఆయన పేర్కొన్నారు.

## విప్లవ తాత్వికుడు, విముక్తి మార్గ దార్శనికుడు

వర్ధంతి అంటే మరణానంతరం కూడా వర్థిల్లే వారసత్వాన్ని సంస్మరించుకోవడం. ఆ మాట పూర్తిగా వర్తించే వ్యక్తి మార్క్స్. 19వ శతాబ్ది ప్రథమ పాదంలో పుట్టిన ఆ మహామనీషి సిద్ధాంతాలు 20 శతాబ్దాన్ని అనన్య సామాన్యంగా మలచి, ఆ శతాబ్ది చివరలో చిందరవందరలు అధిగమించి 21వ శతాబ్దంలో పునరుజ్జీవం పొందడానికి కారణమైనాయి. అంతకు ముందు నడిచింది పాలక వర్గాధిపత్య చరిత్ర. ఆయన భావధారతో మొదలైంది పాలకవర్గ ధిక్కార చరిత్ర. మార్క్స్ తత్వాలకూ సూక్తులకూ పరిమితమైన తాత్వికుల స్థానాన్ని చరిత్ర నిర్మాతల సరసన చేర్చిన అఖండ మేధావి. ప్రపంచాన్ని పరిపరి విధాల నిర్వచించడం కాదు మార్చాలంటూ విప్లవ శంఖం పూరించిన సాహస సైద్ధాంతికుడు. వాల్టేర్, రూసో, హెగెల్, లెస్సింగ్, హైనే వంటి మహా తాత్వికులందరూ ఒక్కటిగా రూపుదాలిస్తే మార్క్స్ అవుతాడని మోజెస్ హెస్ ప్రశంస చేసేనాటికి ఆయన వయస్సు కేవలం 23. ఆయన మరణించి ఇప్పటికి 142 ఏళ్లు గడిచిపోయినా మార్క్స్నూ మార్క్సిజాన్ని తలుచుకోకుండా ఒక్క రోజు కూడా గడవదు. అంతెందుకు? ఇప్పుడు అమెరికాలో ట్రంప్ రెండవ సారి అధికారంలోకి వచ్చి వికృత విధ్వంస విధానాలు అమలు చేస్తుంటే విశ్లేషకులు మార్క్స్ రచన '18 బ్రూమియర్ ఆఫ్ లూయీ బోనపార్టీ'ని తలుచుకుంటున్నారు. చరిత్ర ఒకసారి విషాదాంతంగా మరోసారి పరిహాస ప్రాయంగా పునరావృతం అవుతుందన్న ఆయన వ్యాఖ్యలను అమెరికా అధినేతకు అన్వయిస్తున్నారు.చరిత్ర తర్కం దేశ దేశాలలో ప్రాచీన కాలపు వేదాంతులు మనుషుల గురించి చాలా తత్వాలు పాడారు. మనిషి పుట్టుకతో స్వేచ్ఛాజీవి గాని ప్రతిచోటా సంకెళ్లతో బంధితుడై వున్నాడని ఫ్రెంచి తత్వవేత్త రూసో వాపోయాడు. ఆ మెట్ట వేదాంతాన్ని బద్దలు కొట్టడానికి ఈ తత్వవేత్త వేదన పారదోలడానికి ఏకకాలంలో మార్గదర్శనం చేశాడు మార్క్స్. ఆయన పుట్టక ముందు శ్రమ దోపిడీ విలువ వర్గం, విముక్తి వంటి పదాలకు వున్న అర్థం వేరు. కష్టపడేవారిపై జాలి పేదలపై సానుభూతి చాలామంది చూపించినా పరిష్కారం చేయడం అటుంచి చెప్పడం కూడా సాధ్యం కాలేదు. అనేక మంది శ్రమను అతి కొద్ది మంది చట్టరీత్యా దోచుకోవడం వల్లనే శత సహస్ర కోటీశ్వరులు కాగలుగుతున్నారనే పరమ సత్యం చాటి చెప్పి సిద్ధాంత రూపం ఇచ్చాడాయన. ఇప్పటి వరకూ నడిచిన (లిఖిత) చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్రే నని తేల్చిచెప్పేశాడు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి. పోయేదేమీ లేదు సంకెళ్లు తప్ప అని అభయమిచ్చాడు. ఈ క్రమంలోనే వలస దేశాల స్వతంత్ర కాంక్ష కూడా చూడగలిగాడు. భారత స్వాతంత్ర్య పోరాటం గురించి ఏ విదేశీ మేధావి కన్నా ముందు సమగ్రంగా చర్చించిన వ్యక్తి ఆయనే! సామాజిక ఆర్థిక రాజకీయ వ్యవస్థల పరిణామ క్రమాన్ని జమిలిగా చూడాలని గ్రహించాడు గనకనే తర్కాన్ని చరిత్రనూ మేళవించగలిగాడు. అది అతి తర్కం కాదు, అనునిత్యం అధ్యయనంతో ప్రతి పరిణామాన్ని పరిశీలిస్తూ పరిపూర్ణం చేసుకోవాల్సిన గతి తర్కం. ఆయన చెప్పిన చరిత్ర క్రమం రాజ వంశాల అనుక్రమణిక కాదు, మానవాళి మజిలీలను మథనం చేసిన మహాధ్యయనం. ప్రకృతిలో లాగే మానవ సమాజంలోనూ మార్పుల వస్తాయని అందుకు శ్రమ జీవులు చోదక శక్తులుగా వుంటారని చెప్పిన సారాంశం మార్క్సిజం. అయితే శ్రమ దోపిడీ పాఠాలు వల్లె వేస్తేనో లేక బానిస సమాజం భూస్వామ్య సమాజం పెట్టుబడిదారీ సమాజం సోషలిజం అని ఒక పరంపరను జపిస్తేనో మార్క్సిజమై పోదు. మార్పు రానూ రాదు. ఆ మూల సూత్రాల ప్రాతిపదికన ఆయా దశల్లో శ్రమ దోపిడీ రూపాలు గాని పీడక వర్గ వ్యూహాలు గాని అర్థం చేసుకుని రాజకీయ బలంతో సంఘటిత శక్తితో ఎదిరించాలి. ఒక్క ముక్కలో దీన్నే నిర్దిష్ట పరిస్థితుల నిర్దిష్ట అధ్యయనం అన్నారు. ఆచరణలో దాన్ని ఆచరణలో పెట్టి అనుకున్న విజయాలు సాధించడం, వచ్చిన విజయాలు నిలబెట్టుకోవడం నిరంతర సంఘర్షణ.మన కాలపు దీపధారిఅంతులేని దారిద్రాన్ని, అష్టకష్టాలనూ భరిస్తూనే మేధావిగా రచనలు చేయడమే గాక విప్లవ కారుడుగా నిరంతరం పోరాడాడు గనకే మార్క్స్ చరిత్ర గమనంలో ప్రజల పాత్రను పసిగట్టగలిగాడు. ఆయన 1883లో మరణిస్తే 1917లో అంటే తను పుట్టిన వందేళ్లకు ఆ విప్లవ సిద్ధాంతాన్ని లెనిన్ జయప్రదంగా అమలు చేశాడు. వర్గాలనే కూలగొట్టే ఇంత సమూలమైన మార్పు ఇంత త్వరితంగా వచ్చిన దాఖలా చరిత్రలో మరొకటి లేదు. అది మార్క్స్ బోధనల, లెనిన్ వ్యూహాల ఔన్నత్యం. సోవియట్ యూనియన్ను స్థాపించాక మార్క్సిజంతో లెనినిజం కూడా చేరినా పునాది మార్క్సిజమే. ఈ విప్లవానికి ముందు వందేళ్లు , తర్వాతి వందేళ్లలో ప్రపంచం ఎలా మారిందీ మారుతున్నదీ పరిశీలించకుండా మార్క్స్ సూత్రాలు బట్టీ వేస్తే ముందుకు పోగలిగింది వుండదు. మార్క్స్ చెప్పిందే అది. నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేయండి అని. కాలం మారింది కాబట్టి విప్లవం, కార్మికవర్గం, శ్రమ దోపిడీ వంటి పదాలకు అర్థం లేదని ఎవరైనా అంటే అంతకన్నా తప్పు వుండదు. 'మార్క్స్ ప్రతీకారం: ప్రపంచాన్ని మలుస్తున్న వర్గపోరాటం' అని అమెరికన్ పత్రిక టైమ్ 2013లో ముఖపత్ర కథనం ఇచ్చింది. ప్రపంచ దేశాలలో అన్నిచోట్ల కన్నా ఎక్కువగా అమెరికాలో ఆర్థిక కేంద్రీకరణ పెరుగుతున్న తీరుపై తీవ్ర హెచ్చరికలు చేస్తూ వీటిపై మార్క్స్ చెప్పిన వర్గ పోరాటాలు ప్రజ్వరిల్లడం తథ్యమని హెచ్చరించింది. పచ్చి మితవాద భావజాల ప్రతీఘాత దాడి, జాతీయ దురభిమానం, భావ ప్రకటనా స్వేచ్ఛపై అణచివేత ఇవన్నీ మార్క్స్ బోధనలను మరింత ముందుకు తెస్తున్నాయి. దేశ దేశాలలో కమ్యూనిస్టులు, కార్మిక నాయకులు, ప్రజాస్వామిక వాదులు, మానవతా మూర్తులు పోరాడుతున్నారు. ఉద్యమాలు చేస్తున్నారు. కొన్ని చోట్ల ప్రజాస్వామిక శక్తులు వీటిపై పోరాడుతూనే ప్రభుత్వాలు నిర్వహిస్తున్నారు. సైద్ధాంతిక ఘర్షణలు సాగిస్తున్నారు. కొత్త గుణపాఠాలు నేర్చుకుంటున్నారు. ఇందులో తప్పొప్పులు వుంటాయి. చిన్న పెద్ద విజయాలూ వుంటాయి. ఎదురుదెబ్బలుంటాయి. కాని మహత్తర త్యాగాలూ వున్నాయి. చెక్కుచెదరని నిబద్ధతలు వున్నాయి. ఈ సంక్లిష్ట క్రమాన్ని అవగాహన చేసుకోకుండా శత్రుశక్తులూ మిత్రులనుకునేవాళ్లు కూడా పోరాడే శక్తులను అవహేళన చేయవచ్చు గాని వాటితోనే చరిత్ర ఆగిపోదు.